



# అ'ద్వితీయ' ప్రస్థానం ఆర్క హాస్పిటల్

- అ'ద్వితీయ' ప్రస్థానం..
- ఆర్క హాస్పిటల్
- క్యాన్సర్ వైద్య సేవల్లో ఘనం
- విజయవంతంగా రెండేండ్లు పూర్తి
- ఖమ్మం గుమ్మంలో తొలి క్యాన్సర్ వైద్యశాల
- జంట నగరాలకు దీటుగా అందుబాటులో వైద్యం
- రాబోవు రోజుల్లో మరిన్ని వైద్య సేవలు




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్









ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో తొలి క్యాన్సర్ హాస్పిటల్‌గా ఆర్క క్రిటికల్ కేర్, ట్రామా, క్యాన్సర్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా గుర్తింపు పొందింది. ఖమ్మం నడిబొడ్డున సరిగ్గా రెండేండ్ల కిందట పురుడుపోసుకున్న ఆర్క హాస్పిటల్ దినదిన ప్రవర్ధమానమై ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అధునాతన క్యాన్సర్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. డా.కుసుమరాజు రవికుమార్, డా.రత్నావత్ రవికుమార్ సారథ్యంలో ఖమ్మంలో నెలకొల్పిన ఆర్క హాస్పిటల్ అతికొద్ది కాలంలోనే అందరికీ చేరువ అయింది. రెండేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం ఆర్క హాస్పిటల్‌లో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అధ్వితీయంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో తనవంతు పాత్ర పోషించేందుకు ఆర్క హాస్పిటల్ కృషిచేస్తోందని ఆర్క హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది.

## హైదరాబాద్‌కు దీటుగా కంప్లీట్ క్యాన్సర్ వైద్య సేవలు

జిల్లాలోని అనేక మంది క్యాన్సర్ రోగులు హైదరాబాద్, ముంబై, బెంగళూరు లాంటి నగరాలకు వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోకుండా ఉండేలా నాణ్యమైన వైద్య సేవలతో పాటు వైద్య పరికరాలు అందుబాటులో ఉంచారు. ఎన్నో చారిత్రక పోరాటాలకు, రాజకీయ, సామాజిక చైతన్య ఉద్యమాలకు పురిటి గడ్డ ఉమ్మడి ఖమ్మం జిల్లా. హైదరాబాద్, ముంబై, బెంగళూరు తదితర నగరాలకు దీటుగా శరవేగంగా ఎదుగుతున్న జిల్లా కూడా. అందుకే ఖమ్మం జిల్లా విద్య, వైద్య రంగాల్లో అతికొద్ది సంవత్సరాల్లోనే అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ముందుకెళుతోంది. ఈ క్రమంలోనే ఆర్క హాస్పిటల్ అతికొద్ది రోజుల్లోనే అందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ తనదైన శైలిలో ముందడుగు వేస్తోంది.

## వైద్య సేవల్లో ఘనం...ఆర్క హాస్పిటల్


ఖమ్మం నగరంలో ఎన్ఎస్‌టీ రోడ్‌లో ఉన్న ఆర్క హాస్పిటల్ రెండేండ్లుగా క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. అందుకే జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో క్యాన్సర్‌పై ఉచిత అవగాహన సదస్సులు, ఉచితంగా మెడికల్ క్యాంపులు, వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరైంది. సమాజ సేవలో తనవంతుగా బాధ్యత వహిస్తూ క్యాన్సర్ నివారణకు, అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ ఆర్క హాస్పిటల్ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటోంది. బాహుబలి లాంటి వైద్య బృందం ఆర్క హాస్పిటల్‌లో నిత్యం రోగులకు అందుబాటులో ఉంటారు. వారిలో ప్రధానంగా డా.కుసుమరాజు రవికుమార్, అనస్థియాలజిస్ట్, ఇంటెన్సివిస్ట్ డా. రవికుమార్ కుసుమరాజు, డా. రత్నావత్ రవికుమార్ సారథ్యంలో క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డా. రోజాకిరణ్, డా. వీరపనేని ప్రదీప్ తోపాటు వివిధ వైద్య విభాగాలకు చెందిన వైద్య బృందం రెండేండ్లుగా ఆర్క హాస్పిటల్‌లో మల్టీ స్పెషాలిటీ వైద్యశాలగా ఆధునిక వైద్యం అందిస్తున్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కల్పిద్దాం..డా. రవికుమార్ కుసుమరాజు,ఆర్క హాస్పిటల్

క్యాన్సర్.. ఈ పదం మూడక్షరాలే కానీ, అది మనిషి జీవితంలో అది రేపే కలకలం అంతాఇంతా కాదు..నిండు ప్రాణాన్ని బలితీసుకునే క్యాన్సర్ పేరు వింటేనే చాలా మంది వెన్ను జలదరిస్తుంది. ఎప్పుడు ఎవరికి ఎలా వస్తుందో ఎవరికీ తెలియనిది క్యాన్సర్. వయసు తేడా లేదు. లింగ బేధం అంతకన్నా లేదు. ఎంతటి వారినైనా ఇట్టే మింగే బహా బలశాలి క్యాన్సర్. అందుకే క్యాన్సర్ భూతాన్ని తలచుకుంటేనే కండ్లల్లో భయం, మాటల్లో తడబాటు, గుండెల్లో భయం పుట్టుకొస్తాయి. మృత్యువు వెంటాడుతున్నట్టే అనిపిస్తుంది. క్యాన్సర్ భూతం ప్రపంచ వ్యాప్తంగా ఎలా తరుముకొస్తుందో తెలుసుకోవాలంటే ఒకసారి ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాలను గమనిస్తే తేటతెల్లం అవుతుంది. అందుకే రోజురోజుకూ నివురుగప్పిన నిప్పులా వెంటాడుతున్న క్యాన్సర్‌పై ఆర్క హాస్పిటల్ బాధ్యతగా ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది.

## ఆందోళన వద్దు అవగాహనే ముద్దు.. డా.రత్నావత్ రవికుమార్, ఆర్క హాస్పిటల్

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం భారతదేశంలో 2022 సంవత్సరంలో భారత్‌లో మొత్తం 14.1లక్షల క్యాన్సర్ కేసులు నమోదు కాగా, అందులో 50శాతానికి పైగా అంటే 9.1లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్‌లో ఐదేండ్లుగా పోరాటం చేస్తున్న వారి సంఖ్య సుమారు 5.5కోట్ల మంది ఉన్నట్టు లెక్కలు తేల్చింది. ఇదే క్యాన్సర్ మహమ్మారి దాడి. అందుకే గత 23 సంవత్సరాలుగా దాదాపు 172 దేశాల్లో క్యాన్సర్ వ్యతిరేక పోరాటం ఊపందుకుంది. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుని క్యాన్సర్‌ను తరిమికొట్టాలన్న ఆశయంతో ముందడుగు వేస్తున్నారు. ఖమ్మంలో ఆర్క హాస్పిటల్‌ను స్థాపించి అందరికీ తక్కువ ధరల్లోనే నాణ్యమైన క్యాన్సర్ వైద్యం అందిస్తున్నాము. నిపుణులైన వైద్య బృందం నిరంతరం అందుబాటులో ఉంటుంది.



# పల్స్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

- 11 ఏళ్ల చిన్నారి కడుపులోంచి వెంట్రుకలు వెలికితీత





ఖమ్మం, మార్చి 27, కెరటం న్యూస్

నగరంలోని పల్స్ ఆసుపత్రిలో పదకొండేళ్ల చిన్నారికి అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. బాలిక కడుపులో నెలల తరబడి పేరుకుపోయి సుమారు 25 సెంటీ మీటర్ల పొడవు, 10 సెంటీ మీటర్ల వెడల్పుతో మిగతా 2లో..

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
గురువారం 28, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అమృత ఆస్పత్రి ఔదార్యం

- అనాథ పిల్లలకు అండగా నిలిచిన డాక్టర్ బాబురావు
- 40 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్,స్టేషనరీ పంపిణీ
- నదాన్ పరిండే ఫౌండేషన్- మాన్సైండ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేత



3లో

## కార్యకర్తలే మా

- వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- దాడులు చెయ్యడం పిరికిపందల చర్య..
- బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర
- స్థంబాద్రి శ్రీ లక్ష్మీ నరసింహుని పూజల అనంతరం...

సాయి గణేష్ కుటుంబానికి తాండ్ర వినోద్ రావు పరామర్శ

# బలం, బలగం...



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎన్ని అడ్డంకులెదురైనా..ఎన్ని కష్టాలుపడైనా బీజేపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుం టానని.. ఏదైనా పార్టీకి కార్యకర్తలే పునాది అని... కార్యకర్తలను భయాందోళనలకు గురిచేసి, దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో పిరికిపందల చర్య అని బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు స్పష్టం చేశారు.

2లో..



# దటీజ్ ఎంపీ నామ



- పార్లమెంటులో ప్రజల గొంతుక
- అరుదైన రికార్డు సృష్టించిన ఎంపీ నామ
- పార్లమెంట్‌కు 88.3 శాతం హాజరు
- వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు సంధించిన నామ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు అరుదైన రికార్డు నెలకొల్పారు. 17వ లోక్ సభకు తెలంగాణ నుంచి అత్యధిక రోజులు హాజరైన ఎంపీల్లో నామ నాగేశ్వరావు టాప్‌లో మిగతా 2లో..

## రాజకీయ పార్టీల దిమ్మలకు, స్తూపాలకు

# ముసుగులు వేశారు

### కెరటం డిజిటల్ న్యూస్ ఎఫెక్ట్

కెరటం న్యూస్ మార్చి 27 దుమ్ముగూడెం

పార్లమెంటు ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన వేళ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి 11 రోజులు గడుస్తుండగా దుమ్ముగూడెం మండలంలో అధికారులు ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండలంలో పలు గ్రామాలలో గల రాజకీయ పార్టీల దిమ్మలకు స్తూపాలకు ముసుగులు వేశారు ఇదే క్రమంలో మండల కేంద్రం లక్ష్మీనగరం లో అనేక గ్రామాలలో పలు రాజకీయ మిగతా 2లో..



# కార్యకర్తలే మా బలం, బలగం...

(మొదటిపేజీ తరువాయి..)

నాటి బీఆర్ఎస్ అధికార పక్షం రాజకీయ వేధింపులు భరించలేక 2022 ఏప్రిల్‌లో ఆత్మహత్య చేసుకున్న బీజేపీ కార్యకర్త సామినేని సాయి గణేష్ (26) కుటుంబాన్ని బీజేపీ ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బుధవారం పరామర్శించారు. స్థంబాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర్ రావు తదితర నాయకులతో కలిసి వినోద్ రావు ఖమ్మం పట్టణంలోని జూబ్లీపురలో ఉన్న సాయి గణేష్ నివాసానికి వెళ్లారు. వారి అమ్మమ్మ సావిత్రమ్మని కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం మున్సిపల్



పరిధిలోని 46వ డివిజన్ లో నివసించిన సాయి గణేష్ మీద పెట్టిన దొంగ కేసుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం, ఈ సంఘటనను సీరియస్ గా తీసుకున్న కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఫోన్ లో పరామర్శించడం తెలిసిందే. "కార్యకర్తలే మా బలగం. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ప్రతి కార్యకర్తా మోడీతో, అమిత్ షా తో, కిషన్ రెడ్డితో సమానం. క్యాడర్ ను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నేను భరోసా ఇస్తున్నా," అని వినోద్ రావు చెప్పారు. అంతకుముందు వినోద్ రావు, వారి కుమారుడు వినీత్ స్థంబాద్రి శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వారికి వేద పండితులు ఆహ్వానం తెలిపి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్అల్లిక అంజయ్య, అనంత ఉపేందర్, తజనోత్ భద్రం, చావా కిరణ్, భుక్యా శ్యాం రాథోడ్, పిల్లలమర్రి వెంకట్, పాలేపు రాము, శాసనాల సాయి, గోనెల శివ, దార్ల శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# పల్స్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి..)

జీర్ణాశయానికి అడ్డుగా ఉన్న వెంట్రుకలను తొలగించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అన్వర్ తెలిపిన మేరకు.. 11 ఏళ్ల అమ్మాయి శరణీ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. పలు ఆసుపత్రులు తిరిగి చికిత్స తీసుకుంటున్నా.. నొప్పి మాత్రం తగ్గడం లేదు. దీంతో ఆ పాప తల్లిదండ్రులు తమ ఆసుపత్రికి రాగా.. తాను క్షుణ్ణంగా పరీక్షించి.. పాప వ్యక్తిగత వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అప్పుడప్పుడు పాప వెంట్రుకలు నోట్లో పెట్టుకుని నమలటం చూశామని చెప్పడంతో.. పరీక్షలు నిర్వహించగా.. జీర్ణకోశంలో అడ్డుందని గుర్తించాము.. వెంటనే తమ సహచర వైద్యుడు డాక్టర్ ఆనంద్ గౌడ్ పాప తల్లిదండ్రులకు పరిస్థితి వివరించి ఆపరేషన్ చేశారు. పాప కడుపులో దాదాపు 25 సిఎం పొడవు 10సీఎం వెడల్పు చొప్పున వెంట్రుకలు చుట్టుకుని ఆహారాన్ని లోనికి పోనీయకుండా.. అడ్డుగా ఉన్న వెంట్రుకలు తొలగించారు. ఇప్పుడు పాప ఆరోగ్యంగా ఉందని.. క్రమేపి కోలుకుంటున్నట్లు వెల్లడించారు. వెంట్రుకలు తినటం అనేది ఒక జబ్బు.. దీనిని ట్రైకోఫేజియా (Trichophagia) అంటారని డాక్టర్ అన్వర్ తెలిపారు. మానసిక సమస్య కారణంగా ఈ జబ్బు వస్తుందని ఆయన పేర్కొన్నారు. నెలల తరబడి కడుపులో వెంట్రుకలు పేరుకుపోవడాన్ని ట్రైకోబెజర్ అంటారని వివరించారు.

# దటీజ్ ఎంపీ నామ

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నారు. మొత్తం 273 రోజులకుగాను 241 రోజులు (శాతం 88.3) ఆయన సభకు హాజరై.. వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు అడిగారు. నామా తర్వాత ఎక్కువ రోజులు హాజరైన వారిలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఉన్నారు. ఈయన 240 రోజులు హాజరై.. 78 ప్రశ్నలు మాత్రమే అడిగారు. తెలంగాణ నుంచి అత్యధికం గా ప్రశ్నలు అడిగిన బీఆర్ఎస్ లోక్ సభ సభ్యుల్లో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఉన్నారు. ఆయన 194 రోజుల్లో 345 ప్రశ్నలు అడిగారు. తెలంగాణ ప్రాంత సమస్యలను ఖమ్మం జిల్లా ప్రజల ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్లమెంటులో గళం ఎత్తి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటులో 88.3 % శాతం హాజరై తెలంగాణ, ఖమ్మం ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాడి నెరవేర్చిన నేత నామ నాగేశ్వరావుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. పార్టీలకు అతీతంగా ఆదరించి, మళ్లీ ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించుకొని ఖమ్మం జిల్లా, తెలంగాణ ప్రయోజనాల కోసం మీ సేవలను పొందుతా మని ప్రజలు అంటున్నారు. ఎంపీ పదవికి వన్నె తీసుకురావడమే కాదు తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం నుండి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు కోసం పార్లమెంట్ లో రాష్ట్ర ప్రజల గొంతుకను వినిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాన్ని మరింతగా పెంచిన నాయకుడు నామ నాగేశ్వరరావు అని ప్రశంశలు అందుకుంటున్నారు. ఎన్నో సమస్యల పై ఎన్నో బిల్లుల పై పార్లమెంట్ లో జరిగిన చర్చల్లో పాల్గొని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అద్భుతంగా మాట్లాడిన నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయ పార్టీల దిమ్మలకు, స్తూపాలకు
# ముసుగులు వేశారు



(మొదటిపేజీ తరువాయి..)

పార్టీ దిమ్మలకు స్తూపాలకు ముసుగులు వేయలేదు అధికారుల నిర్లక్ష్యంపై " ఎన్నికల నిబంధన కొన్నిచోట్ల అమలు కొన్నిచోట్ల నిర్లక్ష్యం " అనే కథనం కెరటం డిజిటల్ పత్రికలో ప్రచురితమైంది. దీంతో జరిగిన నిర్లక్ష్యాన్ని గమనించిన అధికారుల యంత్రాంగం మంగళవారం హుటా హుటిన రాజకీయ పార్టీల దిమ్మలకు స్థూపాలకు ముసుగులు వేసే కార్యక్రమంలో పడ్డారు మండల కేంద్రం లక్ష్మీనగరం నర్సాపురం రేగుబల్లి , ములకపాడు జంక్షన్ , చిన్న నల్లబల్లి , పెద్ద నల్లబల్లి, కన్నాపురం కాలనీ తదితర గ్రామాలలో గల రాజకీయ పార్టీల స్థూపాలకు పార్టీ దిమ్మలకు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సిబ్బంది ముసుగులు వేశారు.

## మల్లు నందిని విక్రమార్కకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సతీమని అమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ మల్లు నందిని విక్రమార్క మధిరలోని పలు కార్య క్రమాలలో పాల్గొనడానికి గన్నవరం ఎయిర్పోర్ట్‌కి వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం పలికినకాంగ్రెస్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొనా ధని కుమార్, పారుపల్లి విజయ్ కుమార్, తూ మాటి నవీన్ రెడ్డి, తన్నీరు రామకృష్ణ, y.అనిల్‌కుమార్, సాంబ, సిద్ధం శెట్టి సందీప్ పలువురు కాంగ్రెస్ నాయకులు

# రామ్ చరణ్ బర్త్ డే



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం ఖమ్మం జిల్లా చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు గుండాల వీరేష్ గౌడ్ నాయకులు ఎండి సాదిక్ అలి రాంచరణ్ యువత నగర అధ్యక్షులు కొమ్ము విజేత ఆధ్వర్యంలో రాంచరణ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈరోజు ఖమ్మం నగరంలో అన్నం సేవా ఫౌండేషన్ లో వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక వినోద థియేటర్లో రామ్ చరణ్ జన్మదిన కేక్ కట్ చేసి మెగా అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు చి విజయ్, కొల్లి ఉదయ్, కందుల సందీప్,అల్లు పాండు, కొల్లి అభినయ్, రాపోలు సాయి, తాటి ప్రదీప్, మల్లేపాక మహర్షి, అంబోజీ వ తది తర మెగా అభిమానులు పాల్గొన్నారు.

# మోడీ సైనికుడిలా పనిచేస్తా...

- ఖమ్మం అభివృద్ధికి రూ.12వేల కోట్ల కేంద్రం నిధులు..
- ఖమ్మం చుట్టూ మణిహారంలా జాతీయ రహదారులు
- ఆమె కమల వికాసం ఖాయం
- మీట్ ది ప్రెస్ లో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం బ్యూరో, మార్చి 27, కెరటం న్యూస్**

ఖమ్మం నేను ఇక్కడి బిడ్డను ఖమ్మం జిల్లా సమస్యలు తెలిసిన వాడిని, ఇక్కడి మట్టి విలువ నాకు తెలుసు. సాధకబాధకాలు బాగా తెలుసు మేధావులతో విద్యావంతులతో అనుభవజ్ఞులతో



చర్చించి ఖమ్మం జిల్లా సమస్యల గురించి ఓ అభివృద్ధి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల నిధులు పంపించింది. వాటిని ఇక్కడి ప్రభుత్వాలు తాము చేసిన డెవలప్మెంట్ గా ప్రచారం చేసుకుంటున్నాయి ఖమ్మం జిల్లా



అభివృద్ధికి రూ. 12 వేల కోట్ల రూపాయలు కేంద్రం నిధులు అందించింది ఖమ్మం చుట్టూ నేషనల్ హై వేస్ భరతమాత హారాన్ని తలపిస్తాయి వందల కోట్ల రూపాయలు వెచ్చించి కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ లు అభివృద్ధి చేసింది ఖమ్మం జిల్లాలో ఉన్న యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పించడం మా అజెండాలో ముఖ్యమైనది. మన పిల్లలు చిన్న చిన్న జీతాల కోసం వలస పోవడం బాధాకరం అన్నారు

**సేంద్రియ వ్యవసాయాన్ని బాగా ప్రోత్సహిస్తాం**

కొత్తగూడెం ఎయిర్పోర్ట్ గురించి ఎప్పటినుండో వింటున్నాం, సాకారం చేస్తాం అయోధ్య నుండి భద్రాచలం వరకు ఆధ్యాత్మిక కారిడార్ తీసుకుని వస్తాను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రావడం ఖాయం మన ఖమ్మం లో కమ్యూనిస్ట్ లకు, కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ లకు అవకాశం ఇచ్చారు. ఈ ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి. నా 30 ఏళ్ల అనుభవంతో అభివృద్ధి చేసి చూపుతా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం, పార్టీ కోసం ప్రాణాలర్పించిన సాయి గణేష్ కుటుంబానికి అండగా ఉంటాం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా నాకు అవకాశం ఇస్తే ఖమ్మం జిల్లా ప్రాంతం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు.

**తాండ్ర మనసు తెల్ల కాగితం...బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా**

బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ తాండ్ర వినోద్ రావు తెల్లకాగితం లాంటి స్వచ్ఛమైన వ్యక్తి. వారిని అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీలో కొత్త ఉత్సాహం వెల్లబికుతోంది నిన్న ఆయన భారీ ర్యాలీలో--





బీజేపీ లో ప్రతి ఒక్కరూ అభ్యర్థి అని మాట్లాడిన మాట ప్రతి కార్యకర్త మదిలో కలకాలం ఉంటుంది నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ 400 స్థానాలు గెలుస్తున్నం, అందులో ఖమ్మం సీట్ కూడా ఉంది గత ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ విస్మరించింది, ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులకు గురి చేసింది కాంగ్రెస్ కూడా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేస్తామని ఇంతవరకు అమలు చేయలేదుపార్లమెంట్ సీట్ కోసం చాలా మంది ప్రయత్నం చేసిన ఆ అవకాశం తాండ్ర వినోద్ రావు కు దక్కింది అంతా కలిసి పని చేసి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం టీడీపీ, జనసేన పార్టీలో ఎన్డీఏ లో భాగమే కాబట్టి వారి పూర్తి మద్దతు మాకే ఉంటుంది అన్నారు

**తాండ్ర సమక్షంలో బీజేపీలో చేరికలు**

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం తెల్ల దారుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ చెందిన పలు కుటుంబాలు తాండ్ర వినోద్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరాయి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమృత ఆస్పత్రి ఔదార్యం



**కొత్తగూడెం, కెరటం న్యూస్:** కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ అమృత మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత, డాక్టర్ బాబురావు ఎం.డి(ఎమర్జెన్సీ & చెస్ట్ స్పెషలిస్ట్) ఔదార్యం చాటుకున్నారు. శ్రీ స్నేహలత అండ్ సంధ్యలత అనాధ బాల బాలికల ఆశ్రమం లో దాదాపు 40 మంది చిన్నారులకు డాక్టర్ జయ ఎం.డి. (సుగర్ స్పెషలిస్టు), డాక్టర్ బాబురావు ఎం.డి (ఎమర్జెన్సీ & చెస్ట్ స్పెషలిస్ట్) అందజేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ... చిన్నారుల చదువుకు తమ వంతు చేయూత అందించేందుకు స్కూల్ బ్యాగ్ లు అందజేయడం జరిగిందన్నారు. చిన్నారులు మంచిగా చదువుకుని భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అమృత మల్టీ స్పెషాలి టీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతు న్నామని, రాబోవు కాలంలోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత హాస్పిటల్ సిబ్బంది, సదాన్ పరిండే ఫౌండేషన్-మాన్కైండ్ ఫార్మసీ కొత్తగూడెం మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, మెడికల్ రెప్రజెంటేటివ్- అరుణ్ కుమార్, అమృత రావు, మాధుర్య అక్షర రావు, ఆశ్రమం అధినేత-సముద్రాల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అప్పారి సేవలు మరువలేనివి

- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి
- ఏవీఎస్ వర్ధంతి సభలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించి ఉపాధ్యాయుల మదిలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అమరజీవి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని టీఎస్ యుటిఎఫ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జివి నాగమల్లేశ్వరరావు అన్నారు. టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంమధిర నందు ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఏ కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఏవీఎస్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీగా నిబద్ధతతో నిస్వార్థంగా అంకితభావం తో మూడు దశాబ్దాల పాటుఉపాధ్యాయ ఉద్యమానికి ఏవీఎస్ అందించిన సేవలు మరువలేనివి



అన్నారు. నేటి తరం సంఘ నాయకు లకు కార్యకర్తలకు ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ అర్. లక్ష్మణరావు లు మాట్లాడుతూ ఏవీఎస్ బాటలో ఉపాధ్యాయ ఉద్యమం కొనసా గాలన్నారు. గత రెండు సంవత్సరా లుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా వారు కోరారు. సభకు హాజరై సందేశం అందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్,మధిర మండల అధ్యక్ష కార్య దర్శులు, ఏ వినోద రావు, ఇ.వీరయ్య, ఎర్రుపాలెం అధ్యక్షులు బి.నాగరాజు, మధిర ఉపాధ్యక్షులు ఎం. కస్తూరిబా యి, పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్లూరి ఆంజనేయులు, టి ఏ పి ఆర్ పి ఏ నాయకులు మీరాఖాన్లిలు ఉన్నారు.

## ఐఎస్ ఓ సర్టిఫికేషన్ రెన్యువల్ సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** అవరోధాలను అధిరోహిం చి ముందుకు వెళ్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరొక మైలురాయిని అధిగమించింది. జిల్లాలోని ఐఎస్ఓ రెన్యువల్ సర్టిఫికేషన్ సాధించిన రెండవ కళాశాలగా నమోదైనది. ఈ సర్టిఫికేషన్ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు విద్యా సంబంధమైన అన్ని విషయాలను ఆడిట్ చేసిన తర్వాత అందజేయడం జరుగుతుంది. ఈ సర్టిఫికేషన్ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి హెచ్ వైఎం సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసినట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. కళాశాలకు ఐఎస్ ఓ రెన్యువల్ సర్టిఫికేషన్ గుర్తింపు రావడం పట్ల కళాశాలకు మంచి గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ ఎన్ శాస్త్రి తెలిపారు. కళాశాలకు ఐఎస్ ఓ గుర్తింపు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఇందిర, అరుణ, డాక్టర్ సుజాత, డాక్టర్ వీరన్న, అఫ్రోజ్, శ్రీనివాసరావు మరియు అధ్యాపకేతర బృందం హర్షం వ్యక్తం చేశారు.

## గార్ల ప్రభుత్వ హాస్పిటల్లో సందర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య మరియు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** బుధవారం గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మరియు మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు గార్ల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో గార్ల సిహెచ్ సి సందర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆస్పత్రిలోని ఉన్న వైద్య సేవలను పరిశీలించారు అనంతరం వారు జిల్లా సూపర్డెంట్ వెంకటరాముల తో మాట్లాడుతూ గతంలో పనిచేసిన డాక్టర్లు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ డాక్టర్ హనుమంతరావు డాక్టర్ బాలు నాయక్ లను మళ్లీ గార్ల సిహెచ్ సి లోనే కొనసాగించాలని సూచించారు మిగిలిన వైద్య సిబ్బందిని కూడా నియమించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్ల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ,గార్ల ఎంపిపి బట్టు నాగరాజు ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, గార్ల సిహెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ చింత రమేష్, డిప్యూటీ డిఎంహెచ్ అంబరీష్ వైద్య సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ మండల నాయకులు మంద రాము, కిషన్ రవి నాయక్ షేక్ యాకుబు పాష, వేశమల్ల రాజశేఖర్, గులగట్టు లెనిన్, రాజేష్, ప్రశాంత్, కిరణ్, గూగులోత్ శ్రీను పిల్లలమర్రి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

## అంతరాష్ట్ర సరిహద్దుల చెక్ పోస్టుల తనిఖీ





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా అంతరాష్ట్రయ సరిహద్దు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. వ ం ది , ం రాయపట్నం అంతరాష్ట్రీయ చెక్ పోస్ట్ వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాసరావు తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని కోరారు. 24 గంటలు సిబ్బంది అక్కడ నిధులు నిర్వహించవలసి ఉండగా కనీసం త్రాగునీరు, ఫ్యాను మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది తెలియజేస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** భారత దేశ భావీ భారత ప్రధాని రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చెయ్యటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి గార్ల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గార్ల మండలం నుండి అత్యధిక మెజార్టీని ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు,గార్ల మండల పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్,గార్ల మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ



లక్ష్మి గార్ల మండలం ఎంపీపీ బట్టు నాగరాజు మాజీ ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులు మాలోత్ వెంకట్ లాల్ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం ఎమ్మెల్యే కోరం కనకయ్య మరియు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు కిషన్ , రవి నాయక్, పత్తియ కిషన్,యాకూబ్ పాష,గులగట్టు లెనిన్, అశోక్, ఏసుమల్ల రాజశేఖర్, రాజేష్, ప్రశాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు టీడీపీ సంపూర్ణ మద్దతు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు ఖమ్మం జిల్లా తెలుగు దేశం పార్టీ బుధవారం నాడు సంపూర్ణ మద్దతు తెలిపింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితర సీనియర్ నేతలతో కలిసి వినోద్ రావు టీడీపీ కార్యాలయానికి మర్యాదపూర్వకంగా వెళ్లారు. టిడిపి జిల్లా కార్యదర్శి కేతినేని హరీష్ నేతృత్వంలోని బృందం మిత్రపక్షమైన బీజేపీ బృందానికి స్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలైన రెండు పార్టీల కార్యకర్తలు, నేతలు కలిసికట్టుగా పనిచేసి ఖమ్మంలో జయకేతనం ఎగురవేయాలని ఉభయ పార్టీల నేతలు నిశ్చయించారు. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి తమ పూర్తి మద్దతు ఉంటుందని టీడీపీ నేతలు తెలిపారు.

## గోపాలపురం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కవిత మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** బుధవారం గార్ల మండలంలోని గోపాలపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మరియు ధ్వజ స్తంభ ప్రతిష్ట మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన భారస జిల్లాఅధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరంగా పండగ వాతావరణం నెలకొందని ప్రతి ఒక్కరు దైవభక్తి పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యక్షులు బుడిగ మురళి, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, గార్ల పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్ గోపాలపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు...

# ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో దూసుకుపోతున్న కన్నెబోయిన

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్:** 2024-25 సంవత్సరానికి జరుగుతున్న ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి పోటీ పడుతున్న కన్నెబోయిన నాగేశ్వరరావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ శిష్యుడుగా మంచి పేరు సంపాదించుకున్న కన్నెబోయిన నాగేశ్వరావు అన్ని వర్గాల న్యాయవా దులను కలుపుకొని పోతూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ ఆశీస్సులు



అండదండలు, ఉండటంతో పాటు న్యాయవాది వృత్తిలో ఉద్దండులైన ప్రముఖ న్యాయవాదులు ఆశీస్సులు నాగేశ్వరావుకు ఉండటంతో విజయ అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నాగేశ్వరావు న్యాయవాది చదువులో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అనంతరం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయాన్ని అందించే ఉద్దేశంతో న్యాయవాది వృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తున్నారు. ఒకవైపు రైతుగా మరోవైపు న్యాయవాదిగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్నారు. గురువారం జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో నాగేశ్వరరావు పోటీపడుతున్నారు. గురువారం జగనన్న ఎన్నికల్లో అందరూ న్యాయవాదులు తన వైపే ఉన్నారని అందరి ఆశీస్సులతో తన విజయం తథ్యమని నాగేశ్వరావు అన్నారు. న్యాయవాదులు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని తనకు అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చేందుకు తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు.

# బిజెపిని నిలువరించేది కమ్యూనిస్టులే

- మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలి
- సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంకావాలి
- కమ్యూనిస్టుల అవసరం దేశానికి ప్రస్తుత పరిస్థితిలో ఉందిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ, కెరటం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలో బిజెపి అడుగుపెట్టకుండా నిలువరించే సత్తా కమ్యూనిస్టులకె ఉందని, సిట్టింగ్ స్థానాల్లోనూ బిజెపి అభ్యర్థులు గెలవకుండా ప్రజలను చైతన్యవంతం చేసి అడ్డుకొని తీరుతామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం కదుపుతున్నారని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని,దేశంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని, ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, బిజెపి పాలిత, యుపిఏ అనుకూల రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి విఫలమయ్యారన్నారు. సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలినీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి SK సాబీర్ పాష, కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగాంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు డీ శేషయ్య, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడ్డుమల్లి సాయిబాబా, వాసిరెడ్డి మురళి, జీ వీరస్వామి, భూక్యా దసురు, వట్టికొండ మల్లికార్జున్, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, జీ నగేష్, వీ కొండలరావు, కంచర్ల జమలయ్య, లక్ష్మీపతి, కుమారి హనుమంతరావు, రాములు, భూక్యా శ్రీను, మునిగడప వెంకటేశ్వర్లు, ఉ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ నూతన కమిటీ ఎన్నిక





**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా కేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం బుధవారం సీక్వెల్ రిసార్ట్స్ నందు జరిగింది ఖమ్మం జిల్లా నూతన టేబుల్ టెన్నిస్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి పరిశీలకులుగా రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ నుండి నరసింహారెడ్డి ఖమ్మం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుండి అథ్లెటిక్స్ కోచ్ గౌస్ లు హాజరయ్యారు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పరిశీలకులు ప్రకటించారు. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ కొత్త కార్యవర్గం వివరాలు... ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా బాలసాని విజయకుమార్, కార్యదర్శిగా ఓలేటి సాంబమూర్తి, గౌరవ అధ్యక్షులుగా కొండ శ్రీధర్, డాక్టర్ జొన్నలగడ్డ శశి కుమార్, రాయల సతీష్ బాబు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్గా అనుమొలు శృతి, వైస్ ప్రెసిడెంట్గా కోటగిరి ప్రవీణ్, జంగా కార్తిక్, డా.రవి, డా.ఎంజివి ప్రవీణ్, పిట్టల కామేశ్వరి, ఉప కార్యదర్శిగా పర్సా శ్రావ్య, జాజి చాకో కోశాధికారి పరిటాల చలపతి, కార్యవర్గ సభ్యులుగా రెడ్డి సాయి శివ, గౌరిశెట్టి భవ్య చందు, సంపేట ఉపేందర్, వి.రాంచందర్, జవహర్ పాషా, కాంపాటి నితిన్, అనెం రాజేష్, లీగల్ అడ్వైజర్గా సయ్యద్జి పాషా, కన్వీనర్గా బి ప్రవీణ్ కుమార్, నూతన జిల్లా అధ్యక్షులు బాలసాని విజయకుమార్ మాట్లాడుతూ వచ్చే నెలలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నూతన కమిటీ ద్వారా ప్రతి మండల కేంద్రంలో కూడా టేబుల్ టెన్నిస్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని దాని కొరకు పూర్తి విశ్వాసంతో టేబుల్ టెన్నిస్ అభివృద్ధికి పాటు పడతామని నూతన అధ్యక్షుడు బాలసాని విజయ్ తెలిపారు.

## విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కార్ పోస్టర్ ఆవిష్కరణ




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు ఆవిష్కార్-2024 సంవత్సరానికి నిర్వహించే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసియం మరియు కల్చరల్ ఈవెంట్ కి సంబంధించిన పోస్టర్ని ఆవిష్కరించటం జరిగింది. కళాశాల చైర్మన్ శ్రీ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పి విజయలక్ష్మి, డైరెక్టర్స్ లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ సీఈవో మౌనిష్ ఎర్ర, శ్రీకవిత గారు ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్ని ఆవిష్కరించటం జరిగింది. ఏప్రిల్ 3, 4 తారీకులలో ఈ ఆవిష్కార్ ప్రోగ్రాంని తమ కళాశాలలో ఘనంగానిర్వహించబోతున్నామని కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ తెలియజేశారుతెలియజేశారు. ఈ ఈవెంట్లో వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని తమ టెక్నికల్ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు వారికి ఉన్న వివిధ టాలెంట్ ని ప్రదర్శించడానికి ఈ ఆవిష్కార్ ప్రోగ్రాం చాలా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. విద్యార్థులు తమలో పోటీతత్వాన్ని, తమకి కావలసిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఈ ఆవిష్కార్ ప్రోగ్రాం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జాన్ బాబు, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్. వి. చిన్నయ్య కో కన్వీనర్లు డాక్టర్. ఆయేషా తరుణం, డాక్టర్. శ్రీనివాసరావు వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరస్రాయులైన బాదితకుటుంబం



**కెరటం న్యూస్ మార్చి 27 దుమ్ముగూడెం:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం అయిన సంఘటన దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ సీతానగరం గ్రామం జయంతి కాలనీలో మంగళవారం సాయంత్రం జరిగింది ఈ అగ్ని ప్రమాదానికి సంబంధించి బాదిత కుటుంబ సభ్యులు ప్రత్యక్ష సాక్షులు అందించిన వివరాల ప్రకారం సీతానగరం గ్రామం జయంతి కాలనీలో కొప్పుల నీలం, సావిత్రి వృద్ధ దంపతులు రేకుల ఇంట్లో నివాసం ఉంటున్నారు వృద్ధుడైన నీలం నడవడానికి ఇబ్బంది పడుతున్న కారణంగా రోజు ఇంటి వద్దనే ఉంటుండగా భార్య సావిత్రి పర్ణశాల గుడి ముందు కుంకుమ అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తుంది ఈ క్రమంలో మంగళవారం కూడా ఆమె పర్ణశాల వెళ్ళింది ఈ క్రమంలో సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో కొప్పుల నీలం ఇంట్లోనే నిద్రస్తుండగా ఇంటి పైకప్పు నుండి దట్టంగా పొగలు వస్తున్నాయి ఇది గమనించిన ఇరుగు రమణ అనే మహిళ పెద్దగా కేకలు వేస్తూ ఇంట్లోనే ఉన్న నీలం నీ బయటకు వచ్చేలా చేసింది విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగే అని గమనించిన స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిచిపోయేలా చేశారు రేకులు ఇల్లు కావడంతో అప్పటికే చుట్టూ ఉన్న ఎలుగు



గోడలు దానికి కట్టిన గ్రీన్ క్లాత్ కి మంటలు అంటుకుని ఇల్లంతా వ్యాపించి బట్టలు వంట సామాగ్రి మంచం ఇంట్లో ఉన్న ఇతర సామాన్లన్నీ మంటల్లో కాలి దగ్ధం అయ్యాయి గ్రామస్తులు మంటలు ఇతర ఇళ్లకు వ్యాప్తి చెందకుండా నీళ్లతో మంటలను ఆర్పారు అప్పటికే నీలం ఇంట్లో సర్వం కాలిపోయి బూడిద అయ్యాయి బాధ్యత కుటుంబం కట్టుబట్టలతో నిరస్రాయులగా మిగిలారు . రెక్కాడితే గాని డొక్కాడని ఆ వృద్ధ బాధిత దంపతులను తమకు తోచిన సహాయం చేసి ఆదుకోవాలని గ్రామ యువత ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు



## డింగి సందీప్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**కెరటం న్యూస్ మార్చి 27 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలంలో మంగళవారం లక్ష్మీనగరం పెద్ద కమలాపురం గ్రామాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య పర్యటించారు ఈ సందర్భంగా ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలై అనారోగ్యానికి గురైన యువజన కాంగ్రెస్ నాయకులు డింగి సందీప్ రెడ్డిని లక్ష్మీనగరం లో అతని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు అతని ఆరోగ్యం యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు అనంతరం పెద్ద కమలాపురం గ్రామము లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వర్ష చంటి వివాహం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.